భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల : వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, మార్చి 5 : మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచిం చారు. మండలంలోని వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. వేల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున నదీ సంగమం వద్ద భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. తాగునీటి సదుపాయాలను, పారిశుధ్య ఏర్పాట్లను చేయాలన్నారు. క్యూలైన్ల కోసం బారికేడ్లను, పోలీసు బందుబోస్తు చేయాలన్నారు. ఏర్పాట్లపై ఆర్డీఓచెన్నయ్య, ఆలయ కమిటీ చైర్మన్ సిద్దయ్యతో చర్చించారు. తాసీల్దార్ జవహర్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎస్ఐ ఈ రవి పాల్గొన్నారు.

మెప్మా రిసోర్స్‌పర్సన్ల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా డైరెక్టర్ కరుణాకర్

మిర్యాలగూడటౌన్, మార్చి 5 : మెప్మా రిసోర్స్ పర్సన్ల సమీక్షా సమావేశం పట్టణంలోని సుందరయ్య పార్క్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెప్మా డైరెక్టర్ కరుణాకర్ పాల్గొని మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మెప్మా పరిధిలో అన్ని అంశాలపై సమీక్ష చేశారు. రిసోర్స్ పర్సన్ టార్గెట్, అచీవ్‌మెంట్ బ్యాలెన్స్ తదితర విషయాను తెలుసుకున్నారు. అలాగే స్త్రీ నిధి విషయంలో మిర్యాలగూడ వెనుకంజలో ఉందని దానిని అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్నారు.

కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శివాజీనాయక్, టీఎంసీ బక్కయ్య,కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి: ఎంపీడీఓ

తిప్పర్తి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి

తిప్పర్తి, మార్చి 5: గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎన్ని చేతిపంపులు ఉన్నాయో గుర్తించి, వాటిలో ఎన్ని రిపేరింగ్‌కు వస్తాయో గుర్తించాలని సూచించారు. వీటితో పాటు సింగిల్ ఫేస్ మోటర్లు, త్రిఫేస్ మోటర్లు ఎన్ని ఉన్నాయో గుర్తించి అవసరం వచ్చే వాటి సంఖ్య నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా వేసవిలో తాగు నీటి సమస్య నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగాభవాని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ ముత్తి లింగయ్య

కట్టంగూర్, మార్చి 5 : గ్రామాల్లో తాగు నీటి సమస్యల రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుస్తు జాగ్రత్తగా నీటి సమస్యలు వచ్చే గ్రామాలను గుర్తించాలన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, కార్యాలయ పర్యవేక్షకులు చింతమల్ల చలపతి, మిషన్ భగీరథ ఏఈ నవీన్ పాల్గొన్నారు.

ఇస్మాయిల్‌పల్లిలో వైద్య శిబిరం

కట్టంగూర్, మార్చి 5 : మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో యువకులు, వృద్ధులు, మహిళలకు వైద్యులు ఆకుల శశిధర్, రాము లు పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలోసూరెడ్డి సరస్వతి, యనమల్ల అంజయ్య, లింగస్వామి, ఆంజనేయులు, సైదులు, నవీన్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సద్దాం హుస్సేన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

డాక్యుమెంట్ పోయినది

కొప్పు సత్తయ్య, S/o.నాగయ్య, R/o. H.No. 7-2-68, పానగల్లు నల్లగొండ టౌన్ & జిల్లా, నాకు సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2067/1986 గలది నేను నల్లగొండలోని రామగిరి నుండి పానగల్‌కు వెళ్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥8309345132.
NLG-

CHANGE OF NAME

★I, SHAIK MOULANA, S/o. Burhanuddin, R/o. H.No. 1-9-60/61/1, Vijaya Colony, Suryapet-508 213, TS. Changed My Name as MOHAMMED MOULANA.
NT-328076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపులి : 9182777638

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్



గన్యానాయక్‌తండాలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, మార్చి 5 : గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని కొల్‌ముంతల్‌పహాడ్, చెన్నారం, గన్యానాయక్‌తండా, మేగ్యతండా, వర్ధమానిగూడెం, చింతకుంట్ల, కొర్రతండా గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్డు పనులకు, మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ దూదీపాల రేఖా-శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ పస్నూరి సరస్వతమ్మ,ఎంపీడీఓ రాంరెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ దూదీపాల వేణుధర్‌రెడ్డి, ఎంఏ సీరాజ్‌ఖాన్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, కోట్ల జగదీశ్, ఎంఏ ఖైసర్ ఖాన్, రమావత్ జగన్ నాయక్, రామావత్ రాణీరాజునాయక్, గంధం సురేశ్, పస్నూరి యుగేంధర్‌రెడ్డి, లాలూనాయక్, మంగ్యానాయక్, మధునాయక్, పెద్దిశెట్టి సుధాకర్, ఎంఈఓ మాతృనాయక్, ఏఈ ధర్మేంద్ర పాల్గొన్నారు

పీఏపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాలూనాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో అదనపు గదులకు భూమి పూజతో పాటు పెద్దగట్టు, నంభాపురం, పెద్దగట్టు, చింతలతండా,నక్కల పెంట తండాలో సీసీ రోడ్లు పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరమోని యల్లయ్య, నాయకులు ఏవీరెడ్డి, తేరా సత్యనారాయణరెడ్డి, కుక్కల గోవర్ధన్‌రెడ్డి , సతీశ్ రెడ్డి, బోడియా నాయక్ పాల్గొన్నారు.

మహిళలపై దాడులను నిరసిస్తూ టీఎంసీ నేతల దిష్టిబొమ్మ దహనం

ఎంజీయూలో టీఎంసీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నల్లగొండ రూరల్, మార్చి 5 : పశ్చిమ బెంగాల్‌లో మహిళలపై దాడులను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎంజీయూలో తృణముల్ కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యసమితి సభ్యుడు నవీన్, జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్ షేక్, ఆయన అనుచరులు చేస్తున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. గిరిజన తెగ ప్రాంతాల్లో ప్రజలపై దాడులు, అక్రమ భూకబ్జాలు, మహిళలపై లైంగిక దాడులు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో దయాకర్, అభినవ్, మురళి, వంశీ పాల్గొన్నారు.

చేనేత కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహేందర్ రెడ్డిని శిక్షించాలి

● పద్మశాలి సంఘం చండూరు పట్టణాధ్యక్షుడు భిక్షమయ్య

చండూరు, మార్చి 5 : చేనేత కార్మికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి, కులాన్ని దూషించిన సిరిసిల్ల కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని పద్మశాలి సంఘం చండూరు పట్టణాధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని, కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి తొలగించాలని లేకుంటే ఆందోళనలు ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. కేకే మహేందర్ రెడ్డి చేనేత కార్మికులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆయన ఎక్కడ తిరిగితే అక్కడకు వెళ్లి అప్పడాలు, కండోమ్ దండలతో సన్మానించక తప్పదని పేర్కొన్నారు.

రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం పట్టివేత

త్రిపురారం : స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యంతో ఎస్ఐ వీరశేఖర్, సిబ్బంది

త్రిపురారం, మార్చి 5: మండల కేంద్రంలోని బాబు సాయిపేట రోడ్డులో గల శ్రీనివాస్ మోడ్రన్ రైస్ మిల్లులో సోమవారం రాత్రి 10 గంటలకు తనిఖీ చేయగా 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపారు. మిల్లు గుమస్తా యాదయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

నాంపల్లిలో75 కింటాళ్లు

నాంపల్లి : మండలంలోని మేళ్లవాయి మల్లికార్జున రైస్ మిల్లులో ఎస్ఐ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేయగా రెండు వాహనాల్లో తరలించడానికి సిద్ధంగా ఉన్న 75 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాహనాల డ్రైవర్లు, రైస్ మిల్లు యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపాడు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● బీఆర్ఎస్ నాంపల్లి మండలాధ్యక్షుడు నర్సింహారావు

నాంపల్లి : తుమ్మలపల్లిలో విద్యార్థులకు క్రీడ సామగ్రి అందజేస్తున్న నర్సింహారావు

నాంపల్లి, మార్చి 5 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని 20 ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కేజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడ సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ దొంగకు రిమాండ్..

దేవరకొండరూరల్, మార్చి 5: ట్రాక్టర్ దొంగతనం చేసిన నిందితుడిని మంగళవారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన అంజయ్య ఫిబ్రవరి 18న దేవరకొండ వ్యవసాయ మార్కెట్‌లో తన ట్రాక్టర్‌ను ట్రాలీతో సహా పార్కింగ్ చేసి తిరిగి వచ్చే సరికి చోరీకి గురైంది. దాంతో అంజయ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో హాలియా పట్టణంలో మంగళవారం తనిఖీ చేస్తుండగా మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల గణేశ్ ట్రాక్టర్ తీసుకొని వెళ్తుండగా పట్టుబడ్డాడు. నిందితుడి రిమాండ్‌కు తరలించారు.

ప్రజా పాలన దరఖాస్తుల సవరణకు ప్రత్యేక కేంద్రాలు

నీలగిరి, మార్చి 5 : ప్రజా పాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల్లో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి సవరణ చేసేందుకు నల్లగొండ మున్సిపల్ పరిధిలో 10 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4,5 వార్డులకు కలిసి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సవరణ చేసుకునే వారు ప్రజాపాలన దరఖాస్తు రసీదు, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్‌కార్డు, కరెంటు బిల్లు, గ్యాస్ బుక్ జిరాక్స్, మొబైల్ నంబర్(ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసినది) తీసుకుని వెళ్లాలని కోరారు.

కేంద్రం	వార్డు ఆఫీసర్	ఫోన్ నంబర్
స్వాతంత్ర్య సమరయోధుల భవనం	ఎం.స్వామి	8179882159
గాంధీ పార్క్ (పాతబస్తీ)	బి.శ్రీనివాస్	9908625323
శ్రీనగర్‌కాలనీ పార్క్(32వ వార్డు)	సీహెచ్ ప్రవీణ్‌కుమార్	9010890937
అవుట్‌డోర్ స్టేడియం	కత్తుల యాదయ్య	6309092206
మాన్యంచెల్క కమ్యూనిటీ హాల్	ఎండీ నసీరుద్దీన్	756926208
ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్	ఎం.కల్పన	9010839334
కనకదుర్గ గుడి కమ్యూనిటీ హాల్ (డీవీకేరోడ్)	ఆర్.మహేశ్	9063900727
రవీంద్రనగర్ పార్క్	పి.శ్రావణ్‌కుమార్	9908717953
చర్లపల్లి గ్రామ పంచాయతీ	పి.నవీన్	7013544597
మున్సిపల్ కార్యాలయం	ఎంకే నయీముద్దీన్	8639207444

నేటి బీఆర్ఎస్ ధర్నాను జయప్రదం చేయండి

చిట్యాల, మార్చి 5 : ఎల్ఆర్ఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఈ నెల 6న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో నిర్వహించే ధర్నాకు పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

రేపటి నుంచి ఉమా మహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారం, మార్చి 5: మండలంలోని బైరవుని బండలో గల గంగాభవాని సమేత ఉమామహేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. 7నుంచి 11 వరకు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8న మహాశివరాత్రి రోజు ఏకాదశి రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం అగ్ని ప్రతిష్ఠ, రుద్రహోమం, రాత్రి 12గంటలకు గంగాభవాని సమేత ఉమామహేశ్వరుల కల్యాణం, తెల్లవారుజామున తలంబ్రాలు నిర్వహించనున్నట్లు, జాతరకు సం బంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మాజీ సర్పంచ్ దండ రేణుకాఅశోక్‌రెడ్డి, ఆలయ కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ దండ యాదగిరిరెడ్డి తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

చిట్యాల, మార్చి 5 : ఎల్ఆర్ఎస్‌ను ప్రభుత్వం ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మేలు కోసం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొస్తే ఉచితంగా అమలు చేయాలని గగ్గోలు పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క ఇప్పుడు త మ ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేసేలా చూడాలని ఆయ డిమాం డ్ చేశాడు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది వద్ద ఎల్ఆర్ఎస్ వసూలు చేయడం ప్రజలను మోసం చేయటమేనని అన్నారు.

చిట్యాల దవాఖానను అప్‌గ్రేడ్ చేయాలి

చిట్యాల, మార్చి 5 : చిట్యాల ప్రభుత్వ దవాఖానను 30 పడకలుగా అప్‌గ్రేడ్ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి మరో డాక్టర్‌ను కేటాయించాలని, ఖాళీగా ఉన్న సిబ్బందిని నియమించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే షరీఫ్, దేశగాని బాలరాజు, మేకల భిక్షం పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

కట్టంగూర్, మార్చి 5 : మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి పడడంతో గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొడిచేటి పాపులు ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా కాలు జారి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

పేరూరు సోమేశ్వర ఆలయంలో 8 నుంచి ఉత్సవాలు

హాలియా, మార్చి 5 : మండలంలోని పేరూరు స్వయంభూ సోమేశ్వర ఆలయంలో ఈ నెల 8 నుంచి 11 వరకు శివరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి మంగళవారం తెలిపారు. 9న స్వామివారి కల్యాణం, 10న అగ్నిగుండాలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 9,10 తేదీల్లో స్వచ్ఛంద సేవా సంస్థల సాయంతో అన్నదానం చేయనున్నట్లు వివరించారు.

గడువులోగా ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలి

● కలెక్టర్ హరిచందన

మునుగోడు : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన

మునుగోడు, మార్చి 5 : నిర్ణీత గడువు లోపు ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణికి సంబంధించి ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు. ఆన్‌లైన్ సెటిల్‌మెంట్ రిజిస్టర్ ప్రకారం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలం కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మునుగోడు హైస్కూల్ మన ఊరు-మన బడి పథకం కింద నిర్మించి మరుగుదొడ్డికి కాంట్రాక్టర్ తన బిల్లులు రాలేదని గదులకు తాళం వేసి ఉంచారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కేంద్రాలు

నీలగిరి : ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సరిచేసేందుకు మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ ఏఎం రిజ్వీ జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకానికి గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ మీటర్ కన్స్యూమర్ నంబర్ల పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రత్యేక సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డుల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

సైకిళ్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ బాధ్యులు

చిట్యాల, మార్చి 5 : రోటరీ క్లబ్ చిట్యాల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ హైదరాబాద్ నార్త్ ఆర్థిక సహకారంతో 9వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపల్లి బుచ్చి రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ చిట్యాల రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. రూ.2 లకే 20 లీటర్ల నీరు, కుట్టు మిషన్ల పంపిణీ, వీల్‌చైర్ సైకిల్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేశారని వివరించారు. చిట్యాల క్లబ్ అధ్యక్షుడు గుండెబోయిన శివసాయి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓకు సన్మానం

ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ మాధవరెడ్డిని సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది

నల్లగొండ రూరల్, మార్చి 5 : నల్లగొండ ఎంపీడీఓగా పనిచేస్తున్న వై.శ్రీనివాస్‌రెడ్డి బీబీనగర్‌కు, ఎంపీఓ జూలకంటి మాధవ రెడ్డి చండూరు ఇటీవల బదిలీయ్యారు. ఈ సందర్భంగా వారిని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మనిమద్దె సుమన్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య సన్మానించారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ విధుల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించే వారు అని వారి సేవలను కొనియడారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మూజీబ్, సూపరిటెండెంట్ రవీందర్‌రెడ్డి, ఏపీఎం వినోద, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివుడి తలపాగనేసే కార్యక్రమం ప్రారంభం

నకిరేకల్ : శివుడి తలపాగ నేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంఘం ప్రతినిధులు

నకిరేకల్, మార్చి 5 : మహాశివరాత్రికి శివుడికి అలకరించనున్న తలపాగను నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నేయడం ప్రారంభించినట్లు చేనేత జౌళి శాఖ పర్సన్ ఇన్‌చార్జి జె. రంజిత్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైయింగ్ హాల్‌లో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది తలపాగా నేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు మూడుదుడ్ల సత్తయ్య, చిలుకూరి లక్ష్మీనర్సయ